## 19

# యెషయా:
# మెస్సీయాను గూర్చిన ప్రవక్త

**చదువవలసిన అధ్యాయాలు:** 1, 2, 6-9, 13, 28, 35, 40, 43, 45, 49, 52, 53, 55, 57, 59, 60-62; 64-66.

### శీర్షిక

యెషయా గ్రంథం లేఖకుని పేరట పిలువబడింది. "యెషయా" అంటే "రక్షణ యెహోవావలన కలుగును" అని అర్థం.

### పూర్వ చరిత్ర

పాత నిబంధన 17 ప్రవచన గ్రంథాలలో యెషయా మొదటిది. మొదటి 5 ప్రవక్తల గ్రంథాలను "ప్రధాన (పెద్ద) ప్రవక్తలు" అని అన్నారు. ప్రవక్త అంటే, దేవుని పక్షంగా మాట్లాడేవాడు. దేవునికొరకు మాట్లాడడంలో, ప్రవక్త కొన్నిసార్లు భవిష్యత్తును కూడ తెలిపాడు, కాని అతని పనికి యిది ప్రధానమైన ఉద్దేశం కాదు. అతని ప్రాథమిక భావం తన కాలం నాటిదే.

రాజైన ఉజ్జియా దినములు మొదలుకొని 50 లేక 60 సంవత్సరాలు ప్రవక్తగా, కవిగా, రాజ కార్య దురంధురడుగా, సలహాదారుడుగా, వక్తగా, రచయితగా పని కలిగియున్నాడు (1:1). హిజ్కియా మరణంవరకు కొనసాగాడు (2 దినవృత్తాంతములు 32:32). యెషయా జీవిత కాలంలో, అష్షూరుచే ఉత్తర దేశమైన ఇశ్రాయేలు నాశనం చేయబడింది. యెషయా యొక్క ప్రభావంవలన, ఆ కాలంలో యెరూషలేము తప్పించబడింది. సంస్కరణల కాలం ఎక్కువ దూరం కొనసాగదని యెషయా ఎదురు చూచాడు. అందువలన బబులోను చెరకును, చెరనుండి విడుదలకును తిరిగి వచ్చుటకును అతడు కనిపెట్టాడు. అతని గ్రంథంలో యెషయా మూడు పనులు చేశాడు: (1) తమకు ఏమి సంభవించబోతుందో దాన్ని గూర్చి అతడు యూదా జనులను హెచ్చరించాడు; (2) ఇతర దేశములకు వ్యతిరేకంగా ప్రవచనాలను అతడు పలికి, ఆయన ఏమి పలుకుతున్నాడో దేవుడు ఎరిగినవాడైయున్నట్టు అతడు రుజువు చేశాడు. (3) మేలైన దినాలకొరకు అతడు ఎదురు చూచాడు, చెరనుండి తిరిగి రావడం, మెస్సీయాయు ఆయన రాజ్యమును వచ్చునని అతడు పలికాడు.

కోరెషు పుట్టుకకు రమారమి 200 సంవత్సరాలకు ముందుగానే పారసీక దేశపు రాజైన కోరెషును యెషయా పేరుతో చెప్పాడు. లేఖనాలు దైవప్రేరేపితములు కాదని అనేవారు - బైబిలు యిద్దరు లేక అంతకంటె ఎక్కువ మంది "యెషయాలను"

సూచిస్తున్నట్టునూ, వారిలో ఒకడు కోరెషు తరువాత జీవించినట్టును - వారంటారు. ఏదియెలాగున్నా, దైవప్రేరేపితమైన బైబిలు (2 తిమోతి 3:16, 17 చూడు), యెషయా అనబడే ఒకే ఒకని ఎరుగు. కోరెషును గూర్చిన ప్రవచనము (44:28; 45:1-14) బైబిల్లో బహు సుప్రసిద్ధమైనది.

యెషయా మెస్సీయా ప్రవచనములకు ప్రత్యేకంగా తెలియబడినవాడైయున్నాడు (లూకా 4:17-21; యోహాను 12:41; అపొస్తలుల కార్యములు 8:26-35నుండి గమనించు). క్రొత్త నిబంధనలో అతడు 40 కంటె ఎక్కువసార్లు కోట్ చేయబడ్డాడు - మరి ఏ యితర ప్రవక్తకంటెను ఎక్కువ తరచుగా. మెస్సీయాను గూర్చి ఆయన రాజ్యమును గూర్చియు ఎన్ని ఎక్కువ లేఖనాలున్నాయంటే, యెషయా గ్రంథాన్ని "అయిదవ సువార్తగా" సూచించడం అయ్యింది - లేక "యెషయా సువార్త అని పిలవడం జరిగింది."

**అవుట్‌లైన్**

యెషయా "మిక్కిలి చిన్నదైన బైబిలు" అని పిలువబడింది. బైబిలుకు 66 పుస్తకాలున్నాయి, యెషయా గ్రంథానికైతే 66 అధ్యాయాలున్నాయి. మొదటి 39 అధ్యాయాలకు పాత నిబంధన రుచి ఉంది. చివరి 27 అధ్యాయాలకు క్రొత్త నిబంధన రుచి వచ్చింది.

I. హెచ్చరికలు (1-39).
   A. అష్షూరుతో యూదా భక్తిహీనమైన సహవాసానికి వ్యతిరేకంగా (1-12).
   B. ఆయా దేశాలకు వ్యతిరేకంగా - ఆ దేశాలవైపు అటు ఇశ్రాయేలు, యిటు యూదా సహాయం కొరకు ఎదురు చూచిన దేశాలే (13-27).
   C. హిజ్కియాచే ఐగుప్తుతో వ్యర్థమైన సహవాసాన్ని బట్టి యూదాకు వ్యతిరేకంగా (28-35).
   D. చారిత్రక భాగం, ముందుగా ప్రవచింపబడిన అనేక సంగతులు నెరవేర్చబడినవని చూపుతూ (36-39; 2 రాజులు 18-20లతో పోల్చి చూడు).

II. ఓదార్పు (40-66).
   A. బబులోను చెరనుండి విడుదల (40-48).
   B. మెస్సీయా బయలుపరచబడ్డారు (49-57); శ్రమపొందు సేవకుడు (53)!
   C. మెస్సీయా ఆయన రాజ్యము, చెరనుండి తిరిగి వచ్చు రెఫరెన్సు (58-66).

**మెస్సీయానుండి పాఠాలు**

క్రీస్తును గూర్చియు, ఆయన రాజ్యమును గూర్చియు యెషయానుండి కొన్ని భాగాలు

(11:1), యెషయా వేరు, కన్య గర్భమందు జన్మ (7:14), యోహాను పరిచర్య (40:3, 4), ఆయన పరిచర్య (61:1, 2), యూదులచే నిరాకరింపబడుట (8:14, 15; 28:16), ఆయన శ్రమలు, మరణము (53), ఆయన పునరుత్థానం (25:8), పరలోకమందు దావీదు సింహాసనముపై కూర్చుండుట (9:6, 7), సంఘము లేక రాజ్యము స్థాపన (2:2, 3), ఇవ్వబడే క్రొత్త పేరు (62:12).

మెస్సీయాను గూర్చియు, ఆయన రాజ్యమును గూర్చియు యెషయా చెప్పిన అనేక ప్రవచనాలు యేసు దినాల్లోని యూదులచే అపార్థం చేయబడ్డాయి – మరియు వాటిలో కొన్నింటిని కొందరు నేడును అపార్థం చేసికొన్నారు. యూదులు భౌతికమైన నెరవేర్పు కొరకు ఎదురు చూచి నిరాశచెందగా, తన రాజ్యము "ఇహ సంబంధమైనది" కాదని యేసు నొక్కి చెప్పారు (యోహాను 18:36). ఈ జీవితానికి సంబంధించినంతమట్టుకు, యెషయాలోని సమాధాన వాగ్దానం దేవుని ప్రజల హృదయాల్లో నెరవేర్చబడుతుంది; దాని అంతిమ నెరవేర్పు పరలోకంలో జరుగుతుంది. మరల "క్రొత్త ఆకాశము క్రొత్త భూమి" (65:17). ఆది సంబంధానికి తిరిగి పునరుద్ధరింపబడడాన్ని సూచిస్తుంది. యూదులకైతే, చెరనుండి తిరిగి రావడాన్ని సూచిస్తుంది; మనకైతే, మనం దేవునితో ఉండబోయే పరలోకం గురించి మాట్లాడుతుంది.

"Lucifer" అనేదానిచుట్టు (14:12, KJV; NASBలో "Star of the morning") అపార్థం పెనవేసికొంది. "Lucifer" అనే పేరుకు "ప్రకాశించునది" అని అర్థం. అది బబులోనునే గాని అపవాదిని సూచించదు. లేఖనాల్లో "Lucifer" అనే మాట ఈ ఒక్కసారే కన్పిస్తుంది.

ఇతర ప్రవక్తలవలె యెషయా విశ్వాస్యతకు మాదిరియైయున్నాడు. హెబ్రీయులకు 11:37 యెషయాను సూచిస్తున్నట్టు అనేకులు తలంచుతారు. 90 ఏండ్ల ప్రాయంలో యెషయా, రాజైన మనష్షే ఆదేశం మేరకు రెండు ముక్కలుగా రంపముతో కోయబడినట్టు పారంపర్యమంటుంది.

## "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు"
## (యెషయా 6:1-9ఎ)

ఉజ్జీయా 52 సంవత్సరాలు ఏలుబడి చేసి, గొప్ప రాజైయున్నాడు. దేశం వృద్ధి చెందింది (2 దినవృత్తాంతములు 26:5). తరువాత గర్వం ఉజ్జియాను యాజక ధర్మం చేసేలా నడిపించింది. దేవుడు అతనిని కుష్ఠరోగంతో శపించాడు. అతడు బహిష్కరింప బడ్డాడు. అతడు చనిపోయినప్పుడు కనీసం రాజులతో కూడ సమాధి చేయబడలేదు (2 దినవృత్తాంతములు 26:16–23). మనుష్యులపై ఉండే నమ్మికను యిది పూర్తిగా కదిలించివేసింది. నిజమైన రాజు మరణించలేదని యెషయా చూడవలసి వచ్చింది (6:1, 5)!

లోకములోని సమస్య, మన సమాజంలో, సంఘమందు, మన జీవితాల్లోనే మన విశ్వాసం కదులుతుంది. మనం కూడా సజీవుడగు దేవుని చూడవలసియుంది!

I. దర్శనము (6:1–4).

A. యెషయా దేవాలయంలో, దేవుని సముఖంలో ఉన్నాడు!

1. దేవుని వర్ణన (1 వ.).

ఎ. సింహాసనమునందు – ఆయన ఏలుతున్నాడు.

బి. అత్యుత్తమమైన స్థానంలో – ఆయన అందరికి అన్నిటికి పైగా నున్నాడు.

సి. ఆయన వస్త్రం (ప్రసన్నత) దేవాలయాన్ని నిండింది.

2. సెరాపులు (2, 3 వచనాలు).

ఎ. అక్షరార్థంగా, "అగ్నిసములు." దేవుని శీలాన్ని, దేవుని ఘనతను ఈ దూతలు ప్రదర్శిస్తున్నారు.

బి. రెండు రెక్కలతో ఎగురుచు మిగిలిన నాలిగింటిలో దేవుని ప్రసన్నతకు భయ భక్తులను ప్రతి ఒక్కటియు కనుపరచుచు.

సి. "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అంటూ గాన ప్రతి గానము చేస్తున్నారు. దేవుడు అత్యధిక స్థాయిలో పరిశుద్ధుడు. సర్వలోకము ఆయన మహిమతో నింపబడింది. ఆయన దేవాలయానికే పరిమితుడు కాదు.

3. ఆ భవనం అంతా కంపించింది. పొగతో నిండిపోయింది (4 వ.).

B. దేవుడు పరిశుద్ధుడు! యేసు పరిశుద్ధుడు (యోహాను 12:37–41 చూడు)!

1. మనం ఎవరిమో తెలిసికొనేవరకు మన గుర్తింపు యిబ్బందిగా ఉంది. క్రైస్తవులుగా మనలను మనం ఎలా చూచుకొంటామో అనేది మనం దేవుని ఎలా చూస్తామో అనేదాని మీద ఆధారపడియుంటుంది.

2. తన నిర్ణయాలను కార్యకలాపాలను చూడక విడిచిపెట్టు ఒక "మంచి వ్యక్తిగా" బహు ఎక్కువమంది భావం కలిగియున్నారు. పరిశుద్ధ దేవునికి ముఖా ముఖిగా మనం రావాలి!

II. ఆదేశము (పని) (6:5–9ఎ).

A. అది "అయ్యో" అని ఒప్పుకొనడంతో ఆరంభమయ్యింది (5 వ.).

1. ప్రవక్త తరచుగా "అయ్యోలను" (దేవుని శాపాలను) పలికాడు; యెషయా తనమీద తాను "అయ్యో" అనుకున్నాడు.

2. అగ్ని మయమైన దేవుని ప్రసన్నత యొక్క వెలుగులో, తొలిసారిగా యెషయా స్పష్టంగా తన్నుతాను చూచుకొన్నాడు. (యోబు 42:4–6; దానియేలు 10:8, 15–17; హబక్కూకు 3:16; మార్కు 4:41; లూకా 5:8; ప్రకటన 1:17లను కూడ చూడు.)

3. అతడు మునిగిపోయానని అనుకుంటాడు (నిర్గమకాండము

33:20).

B. సమస్త మార్పులు “అక్కటా” అనే శుద్ధీకరణతో (6, 7 వచనాలు).
   1. యెషయా కనికరం కొరకు అడగలేదు; తన నిస్సహాయ స్థితిని గుర్తించాడు.
   2. దేవుని దర్శనంతో యెషయా హృదయం కలతచెందింది, కనికరం విస్తరింపజేయబడింది, దేవుడు కేవలం పరిశుద్ధుడగు దేవుడు మాత్రమే కాదు; ఆయన కనికరముగల దేవుడు కూడా.
      ఎ. మండుతున్న బొగ్గు: మారుమనస్సు బాధాకరమైనది, మార్పు చెందడం బాధాకరమైనది.
      బి. రమ్యమైన మాటలు: “నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగిపోయెను.”

C. “వెళ్లుము” అనే ఆదేశంతో అది అంతమౌతుంది (8, 9ఎ వచనాలు).
   1. మొదటిసారిగా దేవుడు మాట్లాడుతున్నాడు.
      ఎ. “నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవును?” యెషయాతో మాట్లాడింది కాదు, పరలోకపు శ్రోతలతో పలుకబడింది.
      బి. పాపములో నశించిన లోకంవైపు దేవుడు చూచి యింకను ఆలోచన కలిగియున్నాడు.
   2. యెషయా అడుగబడనవసరం లేదు; తాను ముందుకొస్తున్నాడు.
      ఎ. “చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము ...”
      బి. యెషయా దేవుని చూడక ముందు, ఆయనచే ఉపయోగింపబడేలా లేడు. నేటి మన సమస్యలు సువార్త సమస్యలు కావు, సేవా సమస్యలు, బైబిలు చదివే సమస్యలు, లేక కానుకల సమస్యలు. మన సమస్యలు ఆరాధనా సమస్యలు, దేవుడు నిజంగా ఏమైయున్నాడో మనం చూడలేదు! చూచినప్పుడు “నన్ను పంపుము” అని అనగలం, మనలను కోరనక్కర లేదు అడుగనక్కర లేదు.
   3. “వెళ్లుము” అని దేవుడు అంటున్నాడు ఆమేన్, ఆమేన్, ఆమేన్.

ముగింపు

దేవుడు దేవాలయంలో కూర్చుండినట్టు నేడు మనం చూడలేం. మనం ఆయనను లేఖనాల్లో చూడగలం. మనలను మనం స్పష్టంగా చూచుకోగలిగితే, దేవుని పరిశుద్ధత ఎదుట యెషయా తన్నుతాను చూచుకొనినట్టు, అప్పుడు మనం కూడా, చిత్తగించుము “నేనున్నాను నన్ను పంపుము” అని చెప్పే విశ్వాసానికి నడిపింపబడతాం.